

manisakshiteluguda liy@gmail.com

మణి సాక్షి MANISAKSHI

నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు

ఎడిటర్ : తాండ్ర శంకర్ గౌడ్

జాతీయ తెలుగు సంచలన దిన పత్రిక

Published from Hyderabad, Mahaboob Nagar, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Rajamandri, Kurnool, Chittoor, Visakhapatam, Prakasham

విలేకరులు కావలెను

మండల రిపోర్టర్లు

నియోజకవర్గం రిపోర్టర్లు

జిల్లా స్టాప్ రిపోర్టర్లు

కావలెను సంప్రదించండి

96184 67971

సంపుటి 03 , సంచిక : 15 , బుధవారం . 30 - 09 - 2026 , పేజీలు : 04, వెల : రూ 2/ , సర్క్యూలేషన్ : తెలంగాణ , ఆంధ్రప్రదేశ్

బొగ్గు కానుగోలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన కేటీఆర్



ఇది మరో తుగ్లక్ నిర్ణయమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శ
చౌకగా లభించే సింగరేణి బొగ్గును కాదని విదేశీ బొగ్గు కొంటున్నారని ఆరోపణ
టన్నుకు రూ. 3,800 బదులు రూ.9,000 చెల్లిస్తున్నారని ఆగ్రహం
ఎవరి ప్రయోజనాల కోసం ఈ నిర్ణయమంటూ ఎక్స్‌లో కేటీఆర్ ప్రశ్న

తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం బొగ్గు కొనుగోలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వపు మరో 'తుగ్లక్ నిర్ణయం'గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా 'ఎక్స్' ద్వారా ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు.చౌకగా లభించే సింగరేణి బొగ్గును పక్కనపెట్టి, భారీ ధర వెచ్చించి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంపై కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి బొగ్గు టన్నుకు సుమారు రూ.3,800కే అందుబాటులో ఉండగా, విదేశాల నుంచి దాదాపు రూ.9,000 వెచ్చించి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఈ నిర్ణయం

కవిత ప్రశ్నలకే సమాధానాలు లేవు
కేటీఆర్, హరీశ్‌పై అద్దంకి దయాకర్ ఫైర్



హరీశ్ రావును గుంటనక్క అని కవితే అన్నారన్న అద్దంకి
కేసీఆర్ కుమారుడు కావడమే కేటీఆర్ ఏకైక అర్హత అని విమర్శ
బీఆర్ఎస్ హయాంలో ఉద్యమకారులపై కేసులు పెట్టారని ఆరోపణ

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావుపై తెలంగాణ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యురాలైన కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు కూడా వారిద్దరి వద్ద సమాధానాలు లేవని ఆయన ఎద్దేవా చేశారు. డబ్బులు ఖర్చు పెట్టి కృత్రిమ ప్రచారాలు, పాటలు చేయించడం మాని, ముందు ఇంట్లో చెల్లి అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ కు హితవు పలికారు.

హరీశ్ రావును 'గుంటనక్క' అని కవితే అన్నారని అద్దంకి తెలిపారు. కేసీఆర్ కొడుకు కావడం తప్ప కేటీఆర్‌కు నాయకత్వ అర్హతలేమీ లేవని, ఆ కుటుంబ సంబంధం లేకపోతే ఆయనకు రాజకీయ మనుగడ సున్నా అని విమర్శించారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడాన్ని కేటీఆర్ తప్పుబట్టడం ఆయన నియంతృత్వ ధోరణికి నిదర్శనమని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారి పార్టీ ఎమ్మెల్యేలకు నిధులు దోచుకోవడానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని విమర్శించారు. అదే సమయంలో సొంత పార్టీలోని గిరిజన ఎమ్మెల్యేల విషయంలో మాత్రం వివక్ష చూపారని అద్దంకి ఆరోపించారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తులతో కలిసి కేసీఆర్ కుటుంబం

వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి భట్టి విక్రమార్క..



భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు.

న్యూఢిల్లీ: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో దళిత-ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, దళిత-ఆదివాసీ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ అధ్యక్షతన తీర్మానం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత దేశంలో




పార్టీ వైఫల్యాన్ని కేసీఆర్‌పై మోపుతున్నావ్.. నాతో పెట్టుకోకు'.. కేటీఆర్‌పై కవిత ఫైర్
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు.

హైదరాబాద్, సెప్టెంబర్ 29: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు(టీఆర్ఎస్) కవిత తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీరుపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ పలు ప్రశ్నలు సంధించారు. తాను బీఆర్ఎస్ పార్టీలోని ఓ వ్యక్తిని విమర్శించినందుకే తనను కొన్ని గంటల్లోనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. ఇప్పుడు తాను విమర్శించిన వ్యక్తితో అంటకాగుతూ.. పార్టీ అధినేత తీరుతోనే నష్టపోయామని బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం పార్టీ వ్యతిరేకం కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు'మీరు మీ పార్టీ అధినేత కేటీఆర్‌ను విమర్శించడం.. ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలను బాహాటంగా తప్పుపట్టడం పార్టీ వ్యతిరేక చర్య కాదా? మీ ఫాంహౌస్‌లు, అక్రమంగా ఇచ్చిన పర్మిషన్లు.. ఆంధ్రా దోస్తులకు ఇచ్చిన నజరానాలు.. క్విడ్ ప్రోకో దందాలతో మీ పార్టీని పాతాళంలోకి నెట్టింది మీరు కాదా?' అని కవిత నిలదీశారు. నిన్నటి బీఆర్ఎస్ మీటింగ్‌లో ఓ రైతు ఫోన్ మాట్లాడుతుంటే 'నీ పెండ్లామా!? అంత అర్జెంటా!? అని అహంకారంతో అతని భార్యనే అవమానించారని మండిపడ్డారు. అలాగే ఓ మహిళా సాయం కోరి వస్తే 'నా కోసం కన్నావా' అని అమ్మనే అవమానించారని ఆరోపించారు. 'గుంటనక్క వీ×చీణ +ూవీజు లో దీూ×చీణ గా పడిపోయి పెద్ద మనిషినే తప్పు బడుతున్నావ్.. బీఆర్ఎస్‌కు గోతిని తవ్వుతున్నావ్' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

'కూర్చున్న కొమ్మనే నరుక్కున్నట్టు.. పార్టీలో మీ వైఫల్యాన్ని.. మీ చేతగానితనాన్ని బీఆర్ఎస్ అధినేతపై మోపుతున్నావు అంటే... ప్రత్యక్ష రాజకీయాల్లో మీ స్థానం ఏమిటో

మహిళా ఎమ్మెల్యేలతో దురుసు ప్రవర్తన:
ఆ పోలీసులను గుర్తించాలన్న తెలంగాణ హైకోర్టు

దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించాలని డీజీపీకి హైకోర్టు ఆదేశం
సంబంధిత పోలీసుల వివరాలను స్పీకర్‌కు సమర్పించాలని సూచన
వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉందని వ్యాఖ్యానించిన కోర్టు
సెప్టెంబర్ 7న అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ



మేం ట్యాంపరింగ్ చేస్తే 400 సీట్లు వచ్చేవి: కాంగ్రెస్‌పై ఈటల ఫైర్



ఓట్ల ట్యాంపరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్‌కు బీజేపీ కౌంటర్
రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత పదవి నుంచి తొలగించాలని డిమాండ్
సోనియా గాంధీ ఓటుపై రాహుల్ సమాధానం చెప్పాలన్న అరవింద్

ఓట్ల ట్యాంపరింగ్ విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము ఓట్లను ట్యాంపరింగ్ చేసి ఉంటే లోక్‌సభలో 400 సీట్లు గెలిచేవాళ్లమని, కేవలం 240 సీట్లతో ఎందుకు

మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

మహిళా ఎమ్మెల్యేలతో దురుసు ప్రవర్తన: ఆ పోలీసులను గుర్తించాలన్న తెలంగాణ హైకోర్టు

దురుసుగా ప్రవర్తించిన పోలీసులను గుర్తించాలని డీజీపీకి హైకోర్టు ఆదేశం సంబంధిత పోలీసుల వివరాలను స్పీకర్‌కు సమర్పించాలని సూచన

వారిపై చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉందని వ్యాఖ్యానించిన కోర్టు సెప్టెంబర్ 7న అసెంబ్లీ వద్ద జరిగిన ఘటనపై బీఆర్ఎస్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణతెలంగాణ అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల దురుసుగా ప్రవర్తించారని ఆరోపణలు ఎదుర్కొంటున్న పోలీసు అధికారులను గుర్తించాలని రాష్ట్ర డీజీపీని హైకోర్టు ఆదేశించింది. మంగళవారం ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఆ అధికారుల వివరాలను సేకరించి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు సమర్పించాలని డీజీపీ సీవీ ఆనంద్‌కు సూచించింది.సెప్టెంబర్ 7న అసెంబ్లీ వర్షాకాల సమావేశాల మొదటి రోజున ఈ ఘటన చోటుచేసుకుంది. నల్ల టీ-షర్టులు ధరించి నిరసన తెలిపేందుకు వెళుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు వద్ద పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులకు, ఎమ్మెల్యేలకు మధ్య తీవ్ర వాగ్వాదం, తోపులాట జరిగింది. ఈ ఘటనలో తమ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు అమర్యాదగా ప్రవర్తించారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ పార్టీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం, బాధ్యులైన అధికారులపై అసెంబ్లీ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకునే అధికారం స్పీకర్‌కు ఉంటుందని స్పష్టం చేసింది. ఒక మహిళా ఎమ్మెల్యే చీర లాగారని, మాజీ హోంమంత్రిగా పనిచేసిన మరో మహిళా ఎమ్మెల్యేను మెడ పట్టుకుని నెట్టారని బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. శాసనసభ్యులను అసెంబ్లీలోకి వెళ్లకుండా నిలువరించే హక్కు పోలీసులకు లేదని, నిబంధనల ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాల్సింది స్పీకర్ మాత్రమేనని సెప్టెంబర్ 8నే హైకోర్టు తేల్చి చెప్పిన విషయం విదితమే. మరోవైపు, ఈ ఘటనకు సంబంధించి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్ రావు సహా పలువురు ఎమ్మెల్యేలపై కేసులు నమోదయ్యాయి. అయితే, తాము ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసులు నమోదు చేయలేదని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ ఇప్పటికే జాతీయ మహిళా కమిషన్, జాతీయ మానవ హక్కుల కమిషన్‌తో పాటు గవర్నర్‌కు కూడా ఫిర్యాదు చేసింది.

పార్టీ వైఫల్యాన్ని కేసీఆర్‌పై మోపుతున్నావ్.. నాతో పెట్టుకోకు'.. కేటీఆర్‌పై కవిత ఫైర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు కవిత తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందించారు. హైదరాబాద్, సెప్టెంబర్ 29: బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఉద్దేశించి తెలంగాణ రక్షణసేన అధ్యక్షురాలు(టీఆర్ఎస్) కవిత తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియా 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ తీరుపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ పలు ప్రశ్నలు సంధించారు. తాను బీఆర్ఎస్ పార్టీలోని ఓ వ్యక్తిని విమర్శించినందుకే తనను కొన్ని గంటల్లోనే పార్టీ నుంచి సస్పెండ్ చేశారని అన్నారు. ఇప్పుడు తాను విమర్శించిన వ్యక్తితో అంటకాగుతూ.. పార్టీ అధినేత తీరుతోనే నష్టపోయామని బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం పార్టీ వ్యతిరేకం కాదా అని కేటీఆర్‌ను ప్రశ్నించారు'మీరు మీ పార్టీ అధినేత కేటీఆర్‌ను విమర్శించడం.. ఆయన తీసుకున్న విధానపరమైన నిర్ణయాలను బాహాటంగా తప్పుపట్టడం పార్టీ వ్యతిరేక చర్య కాదా? మీ ఫాంహౌస్‌లు, అక్రమంగా ఇచ్చిన పర్మిషన్లు.. ఆంధ్రా దోస్తులకు ఇచ్చిన నజరానాలు.. క్విడ్ ప్రోకో దందాలతో మీ పార్టీని పాతాళంలోకి నెట్టింది మీరు కాదా?' అని కవిత నిలదీశారు. నిన్నటి బీఆర్ఎస్ మీటింగ్‌లో ఓ రైతు ఫోన్ మాట్లాడుతుంటే 'నీ పెండ్లామా!? అంత అర్జెంటా!? అని అహంకారంతో అతని భార్యనే అవమానించారని మండిపడ్డారు. అలాగే ఓ మహిళా సాయం కోరి వస్తే 'నా కోసం కన్నావా' అని అమ్మనే అవమానించారని ఆరోపించారు. 'గుంటనక్క వీ×చీణ +ూవీజు లో దీూ×చీణ గా పడిపోయి పెద్ద మనిషినే తప్పు బడుతున్నావ్.. బీఆర్ఎస్‌కు గోతిని తవ్వుతున్నావ్' అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

'కూర్చున్న కొమ్మనే నరుక్కున్నట్టు.. పార్టీలో మీ వైఫల్యాన్ని.. మీ చేతగానితనాన్ని బీఆర్ఎస్ అధినేతపై మోపుతున్నావు అంటే... ప్రత్యక్ష రాజకీయాల్లో మీ స్థానం ఏమిటో అర్థమవుతుందా? నిమజ్జనోత్సవంలో ఎంతమంది సోషల్ మీడియా అఅటశ్రీబవఅఎవతీం ను బతిమాలుకున్నారో ఆ గణేశ్ మహారాజుకు, మీ అంతరాత్మకు తెలుసు. నేను నీలాగా విష నాగుల మాటలు విని మాట్లాడను.. నిర్దిష్టమైన ఆధారాలతోనే మాట్లాడుతాను.. నాతో పెట్టుకోకు!' అంటూ కేటీఆర్‌ను ఉద్దేశించి ఎక్స్‌లో కవిత పోస్ట్ చేశారు.

మేం ట్యాంపరింగ్ చేస్తే 400 సీట్లు వచ్చేవి: కాంగ్రెస్‌పై ఈటల ఫైర్

ఓట్ల ట్యాంపరింగ్ ఆరోపణలపై కాంగ్రెస్‌కు బీజేపీ కౌంటర్ రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత పదవి నుంచి తొలగించాలని డిమాండ్

సోనియా గాంధీ ఓటుపై రాహుల్ సమాధానం చెప్పాలన్న అరవింద్‌ఓట్ల ట్యాంపరింగ్ విషయంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న ఆరోపణలపై బీజేపీ ఎంపీలు ఈటల రాజేందర్, ధర్మపురి అర్వింద్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము ఓట్లను ట్యాంపరింగ్ చేసి ఉంటే లోక్‌సభలో 400 సీట్లు గెలిచేవాళ్లమని, కేవలం 240 సీట్లతో ఎందుకు సరిపెట్టుకుంటామని ఈటల రాజేందర్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీని చూసి ప్రజలు ఛీ కొడుతున్నారని, భారత ప్రజాస్వామ్యాన్ని ఆయన నవ్వులపాలు చేస్తున్నారని మంగళవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ విమర్శించారు.ఈవీఎంలను రాజీవ్ గాంధీ హయాంలోనే ప్రవేశపెట్టారని, వీవీప్యాట్‌లను మోదీ ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈటల గుర్తుచేశారు. ఇదే అంశంపై ధర్మపురి అర్వింద్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ఉన్నంతవరకు 'కాంగ్రెస్ ముక్త్ భారత్' సాధ్యమేనని ఎద్దేవా చేశారు. "పౌరసత్వానికి ముందే సోనియా గాంధీకి ఓటు ఎలా వచ్చిందో రాహుల్ చెప్పాలని" ఆయన డిమాండ్ చేశారు.ఎన్నికల్లో గెలవలేకే కాంగ్రెస్ పార్టీ లేనిపోని సమస్యలను సృష్టిస్తోందని అర్వింద్ ఆరోపించారు. దేశాన్ని, హిందువులను కించపరచడమే లక్ష్యంగా రాహుల్ పనిచేస్తున్నారని విమర్శించారు. రాహుల్ గాంధీని ప్రతిపక్ష నేత పదవి నుంచి వెంటనే తొలగించాలని ఆయన డిమాండ్ చేశారు.

బొగ్గు కొనుగోలుపై ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబట్టిన కేటీఆర్

ఇది మరో తుగ్లక్ నిర్ణయమంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శ

చౌకగా లభించే సింగరేణి బొగ్గును కాదని విదేశీ బొగ్గు కొంటున్నారని ఆరోపణ

టన్నుకు రూ. 3,800 బదులు రూ.9,000 చెల్లిస్తున్నారని ఆగ్రహం

ఎవరి ప్రయోజనాల కోసం ఈ నిర్ణయమంటూ ఎక్స్‌లో కేటీఆర్ ప్రశ్న

తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి నిమిత్తం బొగ్గు కొనుగోలపై కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా తప్పుబట్టారు. దీనిని కాంగ్రెస్ ప్రభుత్వపు మరో 'తుగ్లక్ నిర్ణయం'గా ఆయన అభివర్ణించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా 'ఎక్స్' ద్వారా ఆయన తన నిరసనను వ్యక్తం చేశారు.చౌకగా లభించే సింగరేణి బొగ్గును పక్కనపెట్టి, భారీ ధర వెచ్చించి విదేశీ బొగ్గును దిగుమతి చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించడంపై కేటీఆర్ మండిపడ్డారు. సింగరేణి బొగ్గు టన్నుకు సుమారు రూ.3,800కే అందుబాటులో ఉండగా, విదేశాల నుంచి దాదాపు రూ.9,000 వెచ్చించి దిగుమతి చేసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఈ నిర్ణయం వెనుక ఎవరి ప్రయోజనాలు దాగి ఉన్నాయని, ఈ అదనపు భారాన్ని రాష్ట్ర ప్రజలపై ఎందుకు మోపుతున్నారని ఆయన ప్రశ్నించారు.

దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద బొగ్గు నిల్వలు తెలంగాణలో ఉన్నాయనే విషయాన్ని కేటీఆర్ ఈ సందర్భంగా గుర్తుచేశారు. గతంలో సింగరేణి సంస్థ ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు సైతం బొగ్గును సరఫరా చేసిందని ఆయన పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో సింగరేణి బొగ్గుతోనే టీఎస్ జెన్‌కో నిరంతరాయంగా 24 గంటల విద్యుత్ సరఫరాను అందించిందని వివరించారు. రాష్ట్రంలోనే పుష్కలమైన వనరులు ఉండగా, వాటిని కాదని అధిక ధర చెల్లించి దిగుమతి చేసుకోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు.

కవిత ప్రశ్నలకే సమాధానాలు లేవు: కేటీఆర్, హరీశ్‌పై అద్దంకి దయాకర్ ఫైర్

బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్ రావుపై తెలంగాణ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సొంత కుటుంబ సభ్యురాలైన కల్వకుంట్ల కవిత అడిగే ప్రశ్నలకు కూడా వారిద్దరి వద్ద సమాధానాలు లేవని ఆయన ఎద్దేవా చేశారు. డబ్బులు ఖర్చు పెట్టి కృత్రిమ ప్రచారాలు, పాటలు చేయించడం మాని, ముందు ఇంట్లో చెల్లి అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని కేటీఆర్ కు హితవు పలికారు. హరీశ్ రావును 'గుంటనక్క' అని కవితే అన్నారని అద్దంకి తెలిపారు. కేసీఆర్ కొడుకు కావడం తప్ప కేటీఆర్‌కు నాయకత్వ అర్హతలేమీ లేవని, ఆ కుటుంబ సంబంధం లేకపోతే ఆయనకు రాజకీయ మనుగడ సున్నా అని విమర్శించారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గ బాధ్యతలు అప్పగించడాన్ని కేటీఆర్ తప్పుబట్టడం ఆయన నియంతృత్వ ధోరణికి నిదర్శనమని అన్నారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో వారి పార్టీ ఎమ్మెల్యేలకు నిధులు దోచుకోవడానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చారని విమర్శించారు. అదే సమయంలో సొంత పార్టీలోని గిరిజన ఎమ్మెల్యేల విషయంలో మాత్రం వివక్ష చూపారని అద్దంకి ఆరోపించారు. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వ్యక్తులతో కలిసి కేసీఆర్ కుటుంబం ఫామ్‌హౌస్‌లు, అక్రమ వ్యాపారాలు నడిపిందని దుయ్యబట్టారు. పదేళ్ల పాలనలో తెలంగాణ ఉద్యమ ద్రోహులకు పెద్దపీట వేసి, కోదండరాం, మందకృష్ణ మాదిగ వంటి ఉద్యమ నాయకులపై కేసులు పెట్టి జైలుకు పంపారని విమర్శించారు. బీఆర్ఎస్‌ను తిరిగి అధికారంలోకి రానివ్వకూడదని రాష్ట్ర ప్రజలు ఇప్పటికే నిర్ణయించుకున్నారని అద్దంకి దయాకర్ స్పష్టం చేశారు.

వివక్ష, దాడులపై దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాలి: భట్టి విక్రమార్క..

భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. న్యూఢిల్లీ: భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు అయినా దళితులపై వివక్ష, దాడులు కొనసాగుతున్నాయని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తమ ఆత్మగౌరవం, హక్కుల పరిరక్షణ కోసం దళితులు, ఆదివాసీలు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ ఎంపీల ఫోరం ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో దళిత-ఆదివాసీ ఆత్మగౌరవ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు సీతక్క, వివేక్ వెంకటస్వామి, ఎంపీలు మల్లు రవి, బలరాం నాయక్, గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యే వినోద్ వెంకటస్వామి తదితరులు హాజరయ్యారు. అలాగే కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు, దళిత-ఆదివాసీ వర్గాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి మాట్లాడుతూ.. అంటరానితనానికి వ్యతిరేకంగా మహాత్మా గాంధీ అధ్యక్షతన తీర్మానం జరిగిందని గుర్తు చేశారు. ఆ తర్వాత దేశంలో దళితుల రక్షణ కోసం అట్రాసిటీ చట్టం వచ్చిందని పేర్కొన్నారు. మనుధర్మ శాస్త్రం పేరుతో వెనుకబడిన వర్గాలపై దాడులు జరుగుతున్నాయని.. వారిపై దళితులపై అట్రాసిటీలు ఆగాలని డిమాండ్ చేశారు. దేశంలో ప్రతి ఒక్కరికీ సమాన హక్కులు, గౌరవం, రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఉత్తరాఖండ్‌లో జరిగిన ఘటనపై భట్టి విక్రమార్క తీవ్రంగా స్పందించారు. అంచెలంచెలుగా ఎదిగి సీఎల్పీ నేతగా పని చేశారని, రాజ్యసభలో ప్రతిపక్ష నేతగా, ప్రస్తుతం ఏఐసీసీ అధ్యక్షుడిగా ఖర్గే కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఖర్గే హాజరైన వేదికను అనంతరం శుద్ధి చేయడం అత్యంత దారుణమని భట్టి విమర్శించారు. బీజేపీ పాలనలో దళితులను రెండో తరగతి పౌరులుగా చూస్తున్నారనే భావన కలుగుతోందని ఆరోపించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాల్సిన అవసరం ఉందని, అప్పుడే ప్రతి ఒక్కరికీ రక్షణ, సమానత్వం దక్కుతుందని భట్టి విక్రమార్క అన్నారు.

అనంతరం కాంగ్రెస్ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాట్లాడుతూ.. దేశంలో ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా బీజేపీ పాలన కొనసాగుతోందని ఆరోపించారు. సమాజానికి వ్యతిరేకంగా మనువాద భావజాలాన్ని అమలు చేస్తున్నారని విమర్శించారు. సనాతన ధర్మం పేరుతో అంటరానితనాన్ని పెంచి పోషిస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాఖండ్‌లో ఖర్గే సమావేశం అనంతరం జరిగిన పరిణామాలను బీజేపీ, ఆర్ఎస్ఎస్ వ్యతిరేకించకపోవడం పలు ప్రశ్నలకు తావిస్తోందన్నారు. తెలంగాణలో గతంలో కాంగ్రెస్ దళిత నేతలు కేసీఆర్ ఫామ్‌హౌస్ వద్దకు వెళ్లిన సందర్భంలో పసుపు నీళ్లు చల్లిన ఘటనను కూడా అద్దంకి దయాకర్ ప్రస్తావించారు. 'ఢిల్లీలో పెద్ద మోదీ.. గల్లీలో చిన్న మోదీ కేసీఆర్' సనాతన ధర్మం పేరుతో మనువాదాన్ని అమలు చేస్తున్నారని ఆరోపించారు. ఖర్గేపై దాడిని రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని అన్నారు. ఈ విషయంలో బీజేపీ, ఆర్ఎస్ఎస్ మూల్యం చెల్లించుకోక తప్పదని వ్యాఖ్యానించారు. కాగా, దళితులు, ఆదివాసీల ఆత్మగౌరవం, హక్కులు, సమానత్వం కోసం పోరాటాన్ని మరింత బలోపేతం చేయాలని సమావేశంలో కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు.

డ్రగ్స్ పై పోరాడుదాం... రేపటి బంగారు సమాజాన్ని నిర్మిద్దాం మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు చింతల నిర్మల రెడ్డి....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 30:

నేటి యువత డ్రగ్స్ అనే మహమ్మారి బారిన పడి తమ జీవితాలను, తమ కుటుంబాలను నాశనం చేసుకోవడం చాలా బాధాకరమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ మహిళా వైస్ ప్రెసిడెంట్ చింతల నిర్మల రెడ్డిమంగళవారం నిర్మలా రెడ్డి ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ సందర్భంగా నిర్మలా రెడ్డి మాట్లాడుతూ...డ్రగ్స్ వల్ల ఒక వ్యక్తి మాత్రమే కాదు, ఒక కుటుంబం మొత్తం నాశనమవుతుంది. మాదక ద్రవ్యాలకు అలవాటు పడితే ఆరోగ్యం పాడవుతుంది, ఆర్థికంగా చితికిపోతారన్నారు.చివరికి నేరాల బాట పడతారు. ఇది మన సమాజానికి పెను ముప్పు అని పేర్కొన్నారు. తల్లిదండ్రులుగా మనం చాలా అప్రమత్తంగా ఉండాలని, మన పిల్లల ప్రవర్తనలో వస్తున్న మార్పులను గమనించాలని సూచించారు.వారు తరచూ డబ్బులు అడగడం, ఒంటరిగా ఉండడం, కొత్త స్నేహితులతో తిరగడం లాంటివి గమనిస్తే వెంటనే ఆరా తీయాలన్నారు.వారి ఆర్థిక లావాదేవీలను తరచూ పరిశీలించాలన్నారు. పిల్లలకు దగ్గరై, స్నేహితుల్లా మాట్లాడి డ్రగ్స్ వల్ల కలిగే దుష్ప్రభావాలను, జరిగే నష్టాలను వివరించాలని నిర్మలా రెడ్డి సూచించారు.భావితరం వాటికి బానిస కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తెలంగాణను డ్రగ్స్ రహిత రాష్ట్రంగా మార్చడానికి మన తెలంగాణ పోలీస్ శాఖ ఎంతో కృషి చేస్తోందని తెలిపారు.వారికి ప్రజలందరూ సహకరించాలని ఆమె సూచించారు.ఎక్కడైనా డ్రగ్స్ విక్రయాలు, వినియోగం కనిపిస్తే వెంటనే 100 కి డయల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.రండి... అందరం కలిసి డ్రగ్స్ పై పోరాడుదాం, రేపటి బంగారు సమాజాన్ని నిర్మిద్దాం" అని నిర్మలా రెడ్డి పిలుపునిచ్చారు.



జూనియర్ న్యాయవాదులకు అండగా ప్రభుత్వం నిలవాలి

నెలవారీ స్టైపెండ్, ఆరోగ్య బీమా కల్పించాలి

న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్.....

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 30 :



న్యాయవృత్తిలోకి అడుగుపెడుతున్న జూనియర్ న్యాయవాదులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీసీ కుల సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ డిమాండ్ చేశారు.

ప్రాక్టీస్ ప్రారంభించిన తొలి దశలో ఆదాయం లేకపోవడంతో అనేకమంది యువ న్యాయవాదులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. జూనియర్ న్యాయవాదులకు నెలవారీ గౌరవ వేతనం, ఆరోగ్య బీమా, వృత్తిపరమైన శిక్షణ అందించేలా ప్రత్యేక పథకాన్ని అమలు చేయాలని కోరారు.న్యాయవృత్తిలోకి వచ్చే యువతకు ప్రభుత్వం అండగా నిలిస్తేనే న్యాయవ్యవస్థలో సామాజిక ప్రాతినిధ్యం మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చే జూనియర్ న్యాయవాదులకు ప్రత్యేక సహాయం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.

మైనార్టీ సోదరులకు ఓర్సు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

జగిత్యాల పట్టణ టి ఆర్ నగర్ లో ఘనంగా ఓర్సు దినోత్సవం

ముస్లిం మైనార్టీల ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

జగిత్యాల పట్టణంలో ముస్లిం మైనార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన ఓర్సు దినోత్సవం కార్యక్రమంలో జగిత్యాల శాసనసభ్యులు డా. సంజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని, నిర్వాహకులు ముస్లిం మైనార్టీ సోదరులకు ఓర్సు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గంలో అన్ని వర్గాల ప్రజలు సోదరభావంతో, ఐకమత్యంతో పండుగలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించుకోవడం ఆనందంగా ఉందన్నారు. టి ఆర్ నగరాల్లో నిరుపేదలకు +ూ 59 కింద 116 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది అన్నారు. దాదాపు 200మందికి డబల్ బెడ్ రూమ్ ఇండ్ల మంజూరు చేయటం జరిగింది అన్నారు. టి ఆర్ నగర్ అభివృద్ధి కి కట్టుబడి ఉన్నా అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి ప్రభుత్వం అన్నారు. నిరంతరం పేద మధ్యతరగతి ప్రజల సంక్షేమానికి అభివృద్ధి కి కృషి చేస్తా అన్నారు. శాంతి, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవంతో జగిత్యాల మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డి సి సి. అధ్యక్షులు గజంగి నందయ్య మున్సిపల్ చైర్ పర్సన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం మాజీ వైస్ చైర్మన్ మన్సూర్ కౌన్సిలర్ లు చాంద్ పాషా, లావణ్య రాజేందర్ ,పద్మ రాజేందర్, స్వప్న గిరిధర్, పవిత్ర మహేష్ ,మమత రామకృష్ణ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు జెల్ల రవీందర్ , పోగ్రామ్ ఆర్గనైజర్ సద్దాం హుస్సేన్, కోటగిరిమోహన్,మెన్నెనీ ప్రవీణ్ రావు,ముస్లిం మైనార్టీ నాయకులు, మతపెద్దలు,ప్రజాప్రతినిధులు, నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



మణి సాక్షి MANISAKSHI
నిజాన్ని నిర్భయంగా రాసేవారే నిజమైన జర్నలిస్టు
తెలుగు దినపత్రిక

కష్టకాలంలో జర్నలిస్టుకు అండగా ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్

ప్రమాదంలో గాయపడిన సీనియర్ జర్నలిస్టు నాగరాజుకు రూ.22 వేల ఆర్థిక సాయం....

మెట్‌పల్లి (మ ణిసాక్షి) సెప్టెంబర్ 30 :





మహమ్మద్ అఫ్రోజ్ పాటు ప్రింట్ మీడియా సంపూర్ణ ఆరోగ్యం చేకూరాలని వారు ఆకాంక్షించారు. ప్రతినిధులు, జర్నలిస్టులు పాల్గొన్నారు. నాగరాజుకు

జర్నలిస్టు కష్టాల్లో ఉంటే తామున్నామంటూ ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ అండగా నిలిచింది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కరీంనగర్‌లోని ఐకాన్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్టు నాగరాజును ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ప్రతినిధులు పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.చికిత్స పొందుతున్న నాగరాజుకు ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.22,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాగరాజు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన ప్రెస్ క్లబ్ ప్రతినిధులు.. మెరుగైన వైద్యం కోసం తమవంతు సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు.

జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యం

ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు విధి నిర్వహణలో ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, అలాంటి సమయంలో వారి కుటుంబాలకు అండగా నిలవడం జర్నలిస్టు సంఘాల బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఐజేయు మెట్‌పల్లి ప్రెస్ క్లబ్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.

ఒక్కటిగా నిలిచిన జర్నలిస్టు సమాజం

తోటి జర్నలిస్టు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సమయంలో జర్నలిస్టు సమాజం ఒక్కటిగా స్పందించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. నాగరాజు త్వరగా కోలుకుని తిరిగి విధుల్లో చేరాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో ఐజేయు ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బూరం సంజీవ్, జనరల్ సెక్రెటరీ మహమ్మద్ అజీమ్, గౌరవ సలహాదారు దాసం కిషన్, ఉపాధ్యక్షులు

మాట నమ్మి సొంత ఇల్లు కూల్చుకున్నాం.. నేడుఅనాథలమయ్యాం

అధికారులకు బాధితురాలి ఆవేదన.....

జగిత్యాల,/ బుగ్గారం (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 30:



అంకతి గంగాధర్, వార్డ్ మెంబర్ రమేష్, మాజీ వార్డ్ మెంబర్ తల శ్రీనివాస్ గౌడ్‌లి తదితరులు పాల్గొని బాధితులకు మద్దతు తెలిపారు.

గత సంవత్సరం ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని ప్రజాప్రతినిధులు చెప్పిన మాటలు నమ్మి తమ సొంత ఇంటిని తామే కూల్చుకుని నేడు అనాథలమయ్యామని బుగ్గారం మండలానికి చెందిన ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది.ఈ కార్యక్రమంలో తాళ్ల లక్ష్మి, మాజీ వార్డ్ మెంబర్, తదితరులు దరఖాస్తులు అందజేశారు.

ఈ సందర్భంగా తాళ్ల లక్ష్మి మాట్లాడుతూ...

గత ఏడాది ప్రజాప్రతినిధులు మా దగ్గరకు వచ్చి 'మీ సొంత ఇంటిని కూల్చివేసుకోండి, మీకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయించి పక్కా ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. వాళ్ళ మాటలు నమ్మి ఉన్న ఒక్క ఇంటిని కూడా కూలగొట్టుకున్నాం. సంవత్సరం గడిచినా ఇల్లు మంజూరు కాలేదు. ఇప్పుడు మేము అనాథలమైపోయాం. దయచేసి ఈ సెకండ్ విడతలోనైనా మాకు ఇల్లు మంజూరు చేయండని లక్ష్మి అధికారులను కన్నీటి పర్యంతమవుతూ వేడుకున్నారు.తాళ్ల లక్ష్మీకి అండగా మాజీ సర్పంచ్

మంత్రి ప్రారంభించిన ఇంటికే బిల్లు కష్టాలు..

- ఫైనల్ బిల్లు కోసం లబ్ధిదారుడికి ఇబ్బందులు...

- బుగ్గారం పంచాయతీ సెక్రటరీ బాగోతం...

జగిత్యాల,/ బుగ్గారం (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్30:



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో జగిత్యాల జిల్లా బుగ్గారం మండల కేంద్రంలో దారుణం వెలుగుచూసింది.బుగ్గారం మండల కేంద్రానికి ఎండి రఫిక్ కు మొదటి విడతలో ఇందిరమ్మా ఇళ్ళు మంజూరు కాగా లబ్ధి దారుడు ఇళ్ళు పూర్తి చేసి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ఇళ్ళు ప్రారంబింప చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు, నాయకులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సాగౌడ్, పంచాయతీ పాలక వర్గం పాల్గొన్నారు.అయితే ఈ ఇంటికి లాస్ట్ బిల్లురావాల్సి ఉంది.

దీనికి పంచాయతీ కార్యదర్శి అక్బర్, హౌసింగ్ ఏఈ ఇబ్బందులు పెడుతున్నారని మంగళవారం రఫిక్ విలేకరులకు తెలిపారు.సాక్షాత్తు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించబడిన ఎండి రఫిక్ ఇందిరమ్మ ఇంటికి లాస్ట్ బిల్ ఇవ్వడంలో పంచాయతీ కార్యదర్శి అక్బర్ తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని లబ్ధిదారుడు వాపోతున్నారు.లబ్ధిదారుడు రఫిక్ మాటల్లో....

నల్లాలు ఫిట్ చేయలేదు, బిల్లు పంపితే రాకుంటే నన్ను ఏమనొద్దు అంటున్నాడు. నల్లాలు ఫిట్ చేస్తా, చేసినంక ఫొటో కొట్టి పంపి బిల్లు ఇప్పియ్యుండ్రని అంటే కూడా బుగ్గారం పంచాయతీ కార్యదర్శి వినడం లేదని, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు చెప్పుకున్నా...నాకేమి కాదు....నీకు లాస్ట్ బిల్ ఇవ్వడం కష్టమేనని పంచాయతీ కార్యదర్శి అంటున్నాడని లబ్ధిదారుడు ఆవేదన వ్యక్తం చేశారు.అంతేకాదు,హౌసింగ్ ఏఈ కి ఫోన్ చేస్తే "నాకెందుకు ఫోన్ చేశావ్? నా నంబర్ ఎవరిచ్చారు?" అంటూ బెదిరిస్తున్నారని రఫిక్ ఆరోపిస్తున్నారు.

మంత్రి ప్రారంభించిన ఇంటికే ఈ పరిస్థితి ఉంటే, సామాన్య లబ్ధిదారుల పరిస్థితి ఏంటని స్థానికులు ప్రశ్నిస్తున్నారు.నాకు బిల్లు ఇప్పించి న్యాయం చేయాలనీ, ఇబ్బందులు, బెదిరింపులకు పాల్పడిన పంచాయతీ కార్యదర్శి అక్బర్, ఎఇ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల జిల్లా కలెక్టర్ ను రఫిక్ కోరారు.

దళితులు, బలహీనవర్గాల సంక్షేమం పట్టని కేటీఆర్..

రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్..

సిరిసిల్లలో ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయాలని పిలుపు..

రాజన్న సిరిసిల్ల: (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 30:





సిరిసిల్లనియోజకవర్గంలో దళితులు బడుగు బలహీన వర్గాల గా సంక్షేమాన్ని సిరిసిల్ల ఎమ్మెల్యే, మాజీ మంత్రి కేటీఆర్ ఏనాడు పట్టించుకోలేదని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సిరిసిల్లలో రేపు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాదయాత్ర బహిరంగ సభ ఏర్పాట్లను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ విజయ రమణారావు తో కలిసి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ 2014 నుండి 2023 వరకు మంత్రిగా పనిచేసిన కేటీఆర్ సిరిసిల్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నట్లు తాము భావించామని మంత్రి అడ్లూరి అన్నారు. ముఖ్యమంత్రి సభ ఏర్పాట్ల సందర్భంగా గడిచిన వారం రోజులుగా సిరిసిల్లకు వస్తున్న సందర్భంగా తమ సమస్యలు పరిష్కరించాలని పెద్ద సంఖ్యలో ప్రజలు తమ వద్దకు వచ్చి విజ్ఞాపనలు చేస్తున్నారని మంత్రి తెలిపారు. ముఖ్యంగా దళితుల

పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్యం, ప్రజా సౌకర్యాలకు కౌన్సిల్ ప్రాధాన్యత.....

జగిత్యాల:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 30





జగిత్యాల పురపాలక సంఘ కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రీమతి సమిండ్ల వాణి శ్రీనివాస్ అధ్యక్షతన సెప్టెంబర్ నెల--2026 కౌన్సిల్ సర్వసభ్య సమావేశం నిర్వహించబడింది.

ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, పారిశుద్ధ్య సేవలు, ప్రజా సౌకర్యాలు అందించడమే మున్సిపాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. జగిత్యాల పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు కౌన్సిల్ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

సమావేశం ప్రారంభంలో ఇటీవల మృతి చెందిన మున్సిపల్ కార్మికులు చాంద్ ఖాన్, కొండ్ర రవీందర్‌తో పాటు గతంలో మున్సిపాలిటీలో విధులు నిర్వహించిన రిటైర్డ్ ఉద్యోగి అవారి ఆనందం మృతికి సంతాపంగా రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.

సమావేశంలో పట్టణంలోని వివిధ వార్డుల్లో సీసీ రోడ్ల ప్యావ్‌వర్క్ పనులకు మొత్తం రూ.50 లక్షల మేరకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా అవసరమైన ఏర్పాట్లు, ప్రజా సౌకర్యాలకు సంబంధించిన పనులకు, మున్సిపల్ శానిటేషన్ వాహనాల మరమ్మతులకు రూ.4 లక్షలు కేటాయించేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

అదేవిధంగా మున్సిపాలిటీకి సంబంధించిన షాపులను అద్దెకు/లీజుకు ఇచ్చే ప్రక్రియలో భాగంగా, నిబంధనల ప్రకారం టెండర్ ప్రక్రియను చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. పారదర్శకంగా టెండర్ ప్రక్రియను నిర్వహించి, మున్సిపాలిటీకి ఆదాయం సమకూరే విధంగా తదుపరి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు.పట్టణంలోని వివిధ ప్రాంతాలకు సంబంధించిన భూముల వినియోగ మార్పు (చేంజ్ అఫ్ ల్యాండ్ యూస్) ప్రతిపాదనలపై కూడా కౌన్సిల్ సమావేశంలో చర్చ జరిగింది. రెసిడెంటిల్ జోన్ నుంచి కమర్షియల్ జోన్ గా, అలాగే రెసిడెంటిల్ జోన్ నుంచి మిక్స్డ్ (రెసిడెంటిల్ ఉ కమర్షియల్) జోన్ గా భూముల వినియోగ మార్పుకు సంబంధించిన ప్రతిపాదనలను నిబంధనల ప్రకారం పరిశీలించి, సంబంధిత ఉన్నతాధికారుల అనుమతుల కోసం తదుపరి చర్యలు చేపట్టేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది.

కౌన్సిల్ సమావేశంలో ప్రతి సభ్యుడు తమ తమ వార్డులకు సంబంధించిన ప్రజా సమస్యలు, అవసరాలను సమావేశం దృష్టికి తీసుకువచ్చి చర్చించారు. సభ్యులు ప్రస్తావించిన సమస్యలను సంబంధిత అధికారులు గమనించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని చైర్‌పర్సన్ ఆదేశించారు.పట్టణంలోని ప్రజా అవసరాలకు అనుగుణంగా చేపట్టాల్సిన వివిధ అభివృద్ధి, పారిశుద్ధ్య పనులతో పాటు మున్సిపల్ కార్యకలాపాలకు సంబంధించిన పలు అంశాలను కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించారు.

ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ శ్రీమతి జీనత్ పర్వీన్ మునీరుద్దీన్, మున్సిపల్ కమిషనర్ కె. సత్యప్రణవ్, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, డి.ఈ. అరుణ్, టి.పి.ఓ. శ్రీనివాస్, జే.ఏ.ఓ. గణేష్‌తో పాటు మున్సిపల్ ఇంజినీరింగ్, పబ్లిక్ హెల్త్, ఎన్‌పీడీసీఎల్ ఏ.ఈ.లు, ఐ.సి.డి.ఎస్ అధికారులు, మున్సిపల్ సిబ్బంది వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పేదల కన్నీటికి విలువ కట్టలేం.. ఏడాదిలోపే ఇందిరమ్మ ఇళ్ల తాళాలు అందిస్తాం

- పేదవాడి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.....

హైదరాబాద్:- (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 30:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదవాడి కష్టం తెలిసిన ఇందిరమ్మ ప్రభుత్వమని, పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలన్న సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

పేదవాడు తన జీవితకాలంలో ఒక్కసారైనా సొంత ఇంటిని చూసుకోవాలన్న ఆకాంక్షను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. క్యూఆర్/కోర్ ప్రాంతంలో ప్రభుత్వానికి చెందిన వివిధ శాఖల భూములను గుర్తించి, వాటిని హౌసింగ్ శాఖకు బదలాయించి పేదల కోసం గ్రౌండ్ ప్లస్ టెన్ అంతస్తుల అపార్ట్‌మెంట్లు నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు.

నాంపల్లి శాసనసభ నియోజకవర్గంలోని రెడ్ హిల్స్ లో మంగళవారం ఇందిరమ్మ టవర్స్ నిర్మాణానికి మంత్రి పొంగులేటి సహచర మంత్రి అజారుద్దీన్, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

మహానగరంలో ఒక్కో ఎకరం భూమి విలువ రూ.200 కోట్లు, రూ.250 కోట్లు ఉన్నా.. ఆ భూమి ద్వారా ప్రభుత్వానికి ఆదాయం సమకూర్చడం కంటే పేద కుటుంబానికి ఒక సొంత ఇల్లు ఇవ్వడమే ప్రజా ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. పారదర్శకంగా నిర్వహించిన డ్రాలో 480 మంది లబ్ధిదారులను ఎంపిక చేశామని, మిగిలిన వారికి రెండో, మూడో, నాలుగో విడతల్లోనూ ఇళ్లు అందిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలోని మొత్తం 20 నియోజకవర్గాల్లో భూములను గుర్తించామని, సుమారు 16--17 ప్రాంతాల్లో టెండర్ ప్రక్రియ పూర్తయిందని, త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని చెప్పారు.ఏడాదిలోపే ఇంటి తాళాలు ప్రస్తుతం నిర్మిస్తున్న ఒక్కో అపార్ట్‌మెంట్ విలువ సుమారు రూ.80 లక్షల నుంచి రూ.కోటి వరకు ఉంటుందని మంత్రి తెలిపారు. రెండు, మూడు సంవత్సరాల సమయం తీసుకోకుండా ఒక ఏడాదిలోపే నిర్మాణాలు పూర్తి చేసి, ఇదే వేదిక నుంచి లబ్ధిదారులకు ఇంటి తాళాలు అందిస్తానని హామీ ఇచ్చారు.

గతంలో మాదిరిగా కేవలం సర్టిఫికెట్లు ఇచ్చి వదిలేయకుండా.. అవసరమైతే పిల్లల చదువులు, వివాహాలు వంటి కుటుంబ అవసరాల కోసం రుణం పొందే అవకాశం ఉండేలా ఇళ్లను రూపాయి కమిషన్ లేకుండా, రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా నేరుగా లబ్ధిదారుల పేర్లపై రిజిస్ట్రేషన్ చేయించే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం టవర్స్‌లో నివసించే కుటుంబాలకు డ్రైనేజీ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను అక్కడికక్కడే ఆదేశించారు. నిర్మాణ ప్రాంతంలోని డ్రైనేజీని మెయిన్ ట్రంక్ లైన్‌కు అనుసంధానం చేసే బాధ్యతను హౌసింగ్ శాఖ తీసుకుంటుందని తెలిపారు.ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల భాగస్వామ్యాన్ని కూడా నిర్ధారిస్తామని చెప్పారు. వారానికి ఒక రోజు లబ్ధిదారులకు నిర్మాణ ప్రదేశాన్ని సందర్శించే అవకాశం కల్పించి, తమ ఇల్లు నాణ్యతతో నిర్మిస్తున్నారా లేదా అన్నది స్వయంగా పరిశీలించుకునే అవకాశం ఇస్తామని మంత్రి తెలిపారు.

నగరానికి దూరంగా ఇళ్లు కట్టి పేదలను ఇబ్బంది పెట్టం గత ప్రభుత్వాలు నగరంలో పేదలు నివసించే ప్రాంతాలకు 30--40 కిలోమీటర్ల దూరంలో ఇళ్లు నిర్మించడం వల్ల జీవనోపాధి కోసం వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని మంత్రి విమర్శించారు. పేదల జీవనోపాధి, పిల్లల చదువులు, కుటుంబ అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఇళ్ల నిర్మాణ ప్రాంతాలను ఎంపిక చేస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ప్రభుత్వం అంటేనే ఇందిరమ్మ ఇల్లు. ప్రతి తండాలో, ప్రతి గూడెంలో, ప్రతి డివిజన్‌లో, ప్రతి వార్డులో పేదలకు ఇళ్లు నిర్మించి చూపిస్తాం" అని మంత్రి స్పష్టం చేశారు.

గత ప్రభుత్వం పదేళ్లలో చేసిన ఇళ్ల నిర్మాణం కంటే ప్రజా ప్రభుత్వం తొలి విడతలోనే రెట్టింపు ఇళ్లు నిర్మించి చూపిస్తుందని మంత్రి అన్నారు. పేదల సొంతింటి కలను ఎన్నికల హామీగా కాకుండా, ప్రభుత్వ బాధ్యతగా భావించి అమలు చేస్తున్నామని తెలిపారు.

ఇప్పటికే ఎంపికైన 480 మంది లబ్ధిదారులకు మంత్రి అభినందనలు తెలియజేస్తూ, రాబోయే రోజుల్లో రెండో, మూడో, నాలుగో విడతలను ప్రారంభించి, ఎన్నికలలోపు నాలుగు విడతల ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేసి లబ్ధిదారులకు తాళాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

కార్యక్రమంలో భాగంగా మంత్రి పొంగులేటి లక్కీడ్రాలో విజేతలైన లబ్ధిదారులకు ఇళ్ల నెంబర్ల కేటాయిస్తూ వారి పేర్లను ప్రకటించారు. మంత్రి చేతుల మీదుగా మాదేసు లత అనే మహిళకు డ్రాలో ఇందిరమ్మ ఎ టవర్ లోని 801 ఇంటిని కేటాయిస్తూ ప్రకటన చేశారు. ఈ కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఎండీ వీపి గౌతమ్, కలెక్టర్ ప్రియాంక అలా తదితరులు పాల్గొన్నారు.





విభజించి పాలించడం కాంగ్రెస్ నైజం..

హిందుత్వాన్ని విమర్శించినవారు బాగుపడ్డట్టు చరిత్రలో లేదు.

బిజెపి రాష్ట్ర నాయకులు మర్రిపెల్లి సత్యమ్....

పెగడపల్లి:(మణి సాక్షి) న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 30: లౌకికవాదం ముసుగులో హిందుత్వాన్ని దేవీ దేవతలను కించపరుస్తూ ఏది మాట్లాడిన చెల్లుతుందన్న భ్రమలో కాంగ్రెస్ పార్టీ ఉందని కానీ హిందూ ధర్మంతో పాటు హిందూ దేవి దేవతలను అవహేళన చేస్తూ మాట్లాడిన వారు ఎవరు బాగుపడ్డట్టు చరిత్రలో లేదని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మర్రిపెల్లి సత్యమ్ విమర్శించారు.పెగడపెల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మర్రిపెల్లి సత్యమ్ మాట్లాడుతూ విభజించి పాలించడం కాంగ్రెస్ పార్టీ నైజం అని కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం నుండి ఇప్పటివరకు కులాల పేరుతో మతాల పేరుతో ప్రజలను విడదీసిన హిందూ ధర్మం అనే ఒకే ఒక భావనతో భారతదేశంలోని ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని అన్నారు. భారతదేశాన్ని 1200 సంవత్సరాలు విదేశీయులు పరిపాలించిన హిందూ ధర్మాన్ని ఏం చేయలేకపోయారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడదీయాలని చూస్తే కాంగ్రెస్ పార్టీ పతనం అవుతుంది తప్ప హిందువులు మరింత సంఘటన శక్తిగా ఏర్పడి ఒకే తాటిపైకి వచ్చి గతంలో హిందుగాళ్ళు బొందుగాళ్లు అన్న కెసిఆర్ ను ఎలా బొంద పెట్టారో రేవంత్ రెడ్డిని కూడా హిందువులంతా బొందపెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు.కాంగ్రెస్ పార్టీ 1947 సంవత్సరంలో అఖండ భారతదేశాన్ని హిందుస్థాన్,పాకిస్తాన్ గా విభజించిందని తర్వాత భారతదేశంలోని ప్రజలను ఆర్యులు, ద్రవిడులుగా విభజించిందని తర్వాత ఉత్తర భారతదేశం దక్షిణ భారత దేశంగా విభజించడానికి కాంగ్రెస్ పార్టీ బీజం వేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఇప్పుడేమో ఆర్యుల దేవుడు శ్రీరాముడని ద్రవిడుల దేవుడు శివుడని రాముడు సంపన్నుడు కాబట్టి బిజెపి వాళ్లు జైశ్రీరామ్ అంటారని శివుడు పేదవారి దేవుడు కాబట్టి హరహర మహాదేవా అని ఉచ్చరించడం లేదని ముఖ్యమంత్రి హోదాలో వ్యాఖ్యానించడం హిందూ దేవి దేవతల పట్ల నమ్మకం లేకపోవడం వల్లే ఇలాంటి చౌకబారు వ్యాఖ్యలు చేస్తున్నారని అన్నారు.ఎన్నికల ముందు దేవుళ్ళపై ఒట్టేసి గద్దనెక్కినాక విభజించు పాలించు పద్ధతిలో దేవుల్లను కూడా విభజించే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేయడం సిగ్గుచేటని హిందూ దేవి దేవతల మీద నమ్మకం లేకనే ఎన్నికల హామీలు గుప్పించిన ప్రతి చోట హిందూ దేవుళ్ళ మీద ప్రమాణం చేసి తన అపనమ్మకాన్ని చాటుకున్నారని ఎద్దేవా చేశారు. ఒకవేళ కాంగ్రెస్ పార్టీకి సిద్ధ శుద్ధి ఉంటే హర హర మహాదేవ ఉచ్చరించదలచుకుంటే ముందుగా జ్ఞానవాపి మసీదు సమస్యకు పరిష్కారం చూపించి హిందువుల మనసును చూరగొనాలని సవాల్ విసిరారు. బిజెపి వాళ్లు జైశ్రీరామ్ అని మాత్రమే అంటారని కాదని మీరు ఇలాగే మాట్లాడితే జై శ్రీ కృష్ణ అని మధురలోని శ్రీకృష్ణుని ఆలయం నిర్మించేదాకా విశ్రమించబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి ప్రధాన కార్యదర్శి కోట మల్లేశం ఉపాధ్యక్షులు వరద రాము బిజెపి మండల నాయకులు బూరుగు నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



రాయికల్ మండలంలో రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీ విద్యార్థుల భద్రత, సౌకర్యాలకు అత్యంత ప్రాధాన్యత : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

ఆహారం, పారిశుధ్యం, ఉపాధ్యాయులు--విద్యార్థుల హాజరు, మౌలిక వసతుల పరిశీలన.....

జగిత్యాల,(మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 30:

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మంగళవారం రాయికల్ మండలంలోని జగన్నాథ్ పూర్, ఒడ్డె లింగాపూర్ గ్రామాల్లోని రెసిడెన్షియల్ విద్యాసంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలు, పాఠశాలల నిర్వహణ, ఆహారం, పారిశుధ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూరెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆహారం తయారీ, ఆహార పదార్థాల నిల్వ, వినియోగంలో నిర్దేశిత ప్రామాణిక నిర్వహణ విధానాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, వంటశాలల పరిశుభ్రత, పారిశుధ్య నిర్వహణ, ఉపాధ్యాయుల హాజరు, విద్యార్థుల హాజరు తదితర అంశాలను సంబంధిత అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.రెసిడెన్షియల్ విద్యాసంస్థల్లో వంటశాలల పరిస్థితులను పరిశీలించి, అవసరమైన చోట ఆధునీకరణ పనులను వీలైనంత త్వరగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుతున్నాయా, మౌలిక వసతుల్లో ఏవైనా లోపాలు ఉన్నాయా అనే అంశాలను క్షేత్రస్థాయిలో నిరంతరం పరిశీలిస్తూ, సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.రానున్న శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు స్నానానికి వెచ్చని నీరు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన దుప్పట్లు, ఇతర వసతులను ముందుగానే సమకూర్చాలని తెలిపారు. రెసిడెన్షియల్ విద్యాసంస్థల భవనాల్లో అవసరమైన మార్పులు, మరమ్మతులు చేపట్టి విద్యార్థులకు సురక్షితమైన, అనుకూలమైన వాతావరణం కల్పించాలని సూచించారు. అనంతరం ఉప్పుమడుగు గ్రామంలో నిర్మాణంలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాల భవనాన్ని పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను వేగవంతం చేసి నెలలోపు భవన నిర్మాణాన్ని పూర్తి స్థాయిలో పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

ఈ పరిశీలనలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి పి. నరేష్, జిల్లా విద్యాశాఖ అధికారి కె.రాము, తహసీల్దార్ నాగార్జున, ఎంపిడివో నాగార్జున, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





ఐఎంఏ భవన్ లో 25వ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్..

జగిత్యాల (మణి సాక్షి) న్యూస్ సెప్టెంబర్ 30:

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఏ జగిత్యాల జిల్లా బ్రాంచ్ ఆధ్వర్యంలో జగిత్యాల ఐఎంఏ భవన్ లో డొనేట్ బ్లడ్ -- సేవ్ లైవ్స్" కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న 25వ రక్తదాన శిబిరాన్ని జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ప్రారంభించారు.

అనంతరం రక్త దాత లకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రక్తదానం ద్వారా రోడ్డు ప్రమాదాలు,ప్రసూతి,రక్తానికి సంబంధించిన వ్యాధులు ఇతర సమయాల్లో ఆపదలో ఉన్న ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. రక్తదానంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ నిరంతరం శిబిరాలు నిర్వహిస్తున్న ఐఎంఏ ప్రతినిధులను అభినందించారు.మానవ సేవ మాధవ సేవ అందరూ భావించాలి అన్నారు..

ఈ కార్యక్రమంలో డిప్యూటీ డి ఎం హెచ్ ఓ. శ్రీనివాస్,ఐఎంఏ సెక్రటరీ అకుతోట శ్రీనివాసరెడ్డి,కోశాధికారి డా.సుధీర్,కౌన్సిలర్ ప్రశాంత్ రావు, డా.నాగరాజు,డా.శంకర్,డాకృష్ణ మూర్తి,విమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ , వైద్యులు, నాయకులు, ఐఎంఏ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



Edited, Published and owned by KALAVALA SRINIVAS, Published at : H.NO. 38-31, MALLIKARJUN NAGAR, RAMAKRISHNAPUR, VTC: MANDAMARRI, MANCHERIAL, TELANGANA - 504301 .Printed at ETCHERLA GOPALA SWAMY Address 8- : PRIME5NEWS PRINTERS Printing Press (Name & Address) Printer 9-181, YEGUVA KANDRA STREET, PATHAPATNAM, SRIKAKULAM, ANDHRA PRADESH - 532213.. PRGI Registration No : TGBIL/26/A5034 Editor : KALAVALA SRINIVAS , CELL 73868 76834